# పంచ స్నాన విధి

సర్వ వర్ణాల వారికి సధారణమయిన స్నాన విధి ఐదు విధాలు అట.

ధర్మ శాస్త్రంలోని ఈ క్రింది పద్యం వాటిని వివరిస్తుంది

"స్నానం హి పంచ పుణ్యాని కీర్తితాని మహర్షిభిః
ఆగ్నేయం వారుణం బ్రాహ్మ్యం వాయవ్యం దివ్యమేవ చ"

మరి ఈ స్నాన విధి వివరాలు చూద్దామా?

ఆగ్నేయ స్నాన విధి: హోమ భస్మాన్ని లేపనంగా పూసుకోవడం

బ్రాహ్మ్య స్నాన విధి: మంత్రపూరితమయిన నీళ్ళను చల్లుకోవటం

వాయవ్య స్నాన విధి: గోధూళిని సోకించుకోవటం

దివ్య స్నాన విధి: ఎండలోనయినా, వానలోనయినా నిల్చుని ఉండటం

వారుణ స్నాన విధి: జల స్నానం. ఇది శక్తిమంతులకి విధిగా ఆచరణీయమయిన స్నాన విధి. అది కూడా సూర్యోదయం కంటే ముందే స్నానం చేయటం ఆరోగ్యకరం.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

జలస్నానం చేయడానికి వీలుపడని అశక్తులకు మిగిలిన నాలుగు విధులు ఉపయుక్తం.

అదండి వివిధ స్నాన విధ సంగతులు.

Keywords: snAna vidhulu, jala snAnam, Saktimantulu, aSaktulu, sakala varNamulu, sarva varNAlu



PDF created with pdfFactory trial version www.pdffactory.com